శంకర్‌పల్లిలో గాలిపటాలను ఎగురవేస్తున్న చిన్నారులు

శంకర్‌పల్లిలో ముగ్గులు కొనుగోలు చేస్తున్న మహిళలు

భోగభాగ్యాలు ఇవ్వాలని..

- ఘనంగా భోగి పండుగ
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సంబురంగా సాగుతున్న సంక్రాంతి వేడుకలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సంక్రాంతి వేడుకలు సంబురంగా సాగుతున్నాయి. చిన్నారులు, యువత పతంగుల ఎగురవేతలో బిజీగా ఉన్నారు. మహిళలు వివిధ రకాల రంగుల కొనుగోలులో నిమగ్నమయ్యారు. సోమవారం భోగి పండుగను పురస్కరించుకుని మహిళలు ఉదయమే లేచి ఇండ్ల ముందు ముగ్గులేశారు. రంగవల్లుల మధ్యలో గొబ్బెమ్మలను ఉంచి భోగభాగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. వీధుల్లో పాత వస్తువులను వేసి భోగి మంటలు వేశారు. గల్లీల్లో డూడూ.. బసవన్నలా విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు ఆకట్టుకుంటున్నాయి.

– న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

వికారాబాద్‌లో ముగ్గులేస్తున్న మహిళలు

ఫార్మాసిటీలో ప్లాట్లను అమ్ముకోవద్దు

మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, జనవరి 13 : మాజీ సీఎం కేసీఆర్ విజన్‌తో పాలనను అందించారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గ్రామాల్లో పల్లెప్ర కృతి వనాలను ఏర్పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించారన్నారు. మండలం లోని మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో అమెజాన్ కంపెనీ ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, పార్కు వాకింగ్ ట్రాక్, హెల్త్ సెంటర్, డ్వాక్రా, అంగన్‌వాడీ, ఓఆర్‌ఆర్ ప్లాట్లను సోమవారం సాయంత్రం ప్రారంభించి.. అంగన్‌వాడీ చిన్నారులతో కొద్దిసేపు సరదాగా గడిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాజీ పీకే, ఆదిత్య చౌదరిలతో కలిసి మాట్లాడుతూ.. సమాజాభివృద్ధికి సహకరిస్తున్న అమెజాన్ సెంటర్ నిర్వాహకులను కొనియాడారు. ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూములిచ్చిన రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఎకరాకు 121 గజాలను కేటాయించిందని, హెచ్‌ఎండీఏ లేఅవుట్ కూడా చేసి ఇచ్చిందని.. వాటిని తక్కువ ధరకు అమ్ముకో వద్దని ప్రజలకు సూచించారు. భవిష్యత్తులో వాటిని ధర వస్తుందన్నారు. అనంతరం మీర్‌ఖాన్‌పేట్‌లో పతంగులను ఆవిష్కరించారు. గ్రామాల్లో ఉండని ప్రత్యేక అధికారి, కార్యదర్శులపై రంగారెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతీశేఖర్‌గుప్తా, రాములు, సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, అమెజాన్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కను అందించి.. శుభాకాంక్షలు తెలిపి..

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డిని సోమవారం ఆమె నివాసంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందజేసి, శాలువాతో సన్మానించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, అశోక్, దాసు, సురేశ్ ఉన్నారు. **-కడ్తాల్, జనవరి 13**

డూడూ బసవన్నలెక్కడ..?

- గ్రామాల్లో పండుగపూట కానరాని విన్యాసాలు
- డోలు వాయిద్యాలు, సన్నాయి రాగాల జాడేలేదు
- దుర్భర స్థితిలో గంగిరెద్దుల కుటుంబాలు
- వృత్తినే నమ్ముకున్న వేపపూరితండా వాసులు

యాచారం, జనవరి 13 : ఒకప్పుడు సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు.. డూడూ అంటూ డోలు వాయిద్యాలు, సన్నాయి రాగాలు వినిపించేవి. డూడూ బసవన్న...లే రాముడు లే...అమ్మగారికి దండం పెట్టు, అయ్యగారికి దండం పెట్టు...పెద్ద సారుకు దండం పెట్టు వారి కొడుకులు, బిడ్డలు సల్లంగా ఉండాలని దీవించు అంటూ, ఒకప్పుడు ఊరి మధ్యలో శబ్దం వస్తే చాలు.. ఏ వీధిలో గంగిరెద్దులు ఆడిస్తున్నారోనని భావించి పల్లె జనాలు గుంపులుగుంపులుగా అక్కడికి చేరేవారు. అక్కడ గంగిరెద్దులు చేసే విన్యాసాలు, డోలు వాయిద్యాలు, సన్నాయి రాగాల పాటలకు ప్రజలు ఉర్రూతలూగేవారు. అయితే.. ఇప్పుడు ఆ ఆటలు, పాటలు క్రమంగా కనుమరుగయ్యాయి. ఇంటింటికీ విస్తరించిన డిష్, యాంటీనాలు, కేబుల్ ప్రసారాలు, స్మార్ట్‌ఫోన్‌ల పుణ్యమా అంటూ పల్లెపల్లెకూ పాశ్చాత్త సంస్కృతి పాకింది. బుల్లితెరపై రంగుల ప్రపంచాన్ని తిలకిస్తున్న పల్లె జనానికి మన ప్రాచీన కళలపై విసుగు పుట్టింది. దీని ఫలితంగా వీధి కళాకారుల జీవితాలు వీధుల పాలయ్యాయి. గంగిరెద్దుల వారు పొట్టకూటి కోసం పరుగులు తీస్తున్నారు. కొందరు యాచకులుగా, రోజువారీ కూలీలుగా మారారు. గంగిరెద్దులకు సరిపడా తిండి పెట్టలేని స్థితికి చేరారు. ఒకప్పుడు వారి ఇండ్ల ఎదుట నాలుగైదు గంగిరెద్దులుండేవి. నేడు ఒకటి రెండు కనిపించడమే గగనమైనది. గంగిరెద్దుల పోషణ భారమైనా నేటికీ మండలంలోని వేపపూరితండాకు చెందిన గంగిరెద్దుల వారు కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారు.

గంగిరెద్దులే వారికి జీవనోపాధి..

వేపపూరి తండాలోని ఆవుల నర్సింహ, ఆవుల సాయిలు గంగిరెద్దులను ఆడిస్తూనే జీవిస్తున్నారు. ఉండేందుకు ఇల్లు, సాగు చేసుకునేందుకు భూమి లేకున్నా గ్రామాల్లో గంగిరెద్దులను ఆడిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. నర్సింహ తన 15వ ఏటా నుంచే గంగిరెద్దులను ఆడించడం నేర్చుకున్నాడు. గంగిరెద్దులను ఆడించగా ప్రజలు ఇచ్చే పాతచీరలు, ధాన్యం, డబ్బుతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు తోడుగా డోలును వెంకటయ్య వాయించగా, సాయిలు సన్నాయి రాగాలు పాడుతుంటాడు. వీరు మండలంలోనే కాకుండా ఆమనగల్లు, మాడ్గుల, ఇర్విన్, ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల్లో గంగిరెద్దులను ఆడిస్తూ జీవిస్తున్నారు. గతంలో తండాలో 20 మంది వరకు గంగిరెద్దుల వారు ఉండగా.. ప్రస్తుతం ముగ్గురే మిగిలారు. మిగతా వారు నగరానికి వలసవెళ్లారు.

వేపపూరి తండానే ఆదర్శం..

సంక్రాంతి పండుగ వచ్చిందంటే అందరికీ వేపపూరి తండాలోని గంగిరెద్దులు ఆడించే వారే గుర్తుకొస్తారు. పక్క ప్రాంతాలైన తిరుగళ్లపల్లి, సారంపేట, తాళ్లగూడ, చీదేడు గ్రామాల్లో గంగిరెద్దుల వారు ఉన్నా..వారు వృత్తిని మానేసి పట్టణాలకు వలస వెళ్లారు. నర్సింహ, సాయిలు కుటుంబాలు గంగిరెద్దులను సుందరంగా అలంకరిస్తారు. సర్కస్‌లో మాదిరిగా వాటికి విన్యాసాలు నేర్పించి.. ప్రజలు ముందు ప్రదర్శిస్తారు.

గంగిరెద్దుల వారిని ఆదుకోవాలి..

గంగిరెద్దులను ఆడిస్తూ జీవించే వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. కళాకారుల మాదిరిగా తమకూ పింఛన్ ఇవ్వాలి. ఎస్టీ జాబితాలో చేర్చి ఆదుకోవాలి. పూజ యాదవులుగా గుర్తించి తమకు కూడా గొల్ల కురుమల మాదిరిగా పథకాలను వర్తింపజేయాలి. డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలి.

-నర్సింహ, వేపపూరి తండా

శివారు ఖాళీ..

- ఆంధ్రాకు క్యూ కట్టిన నాయకులు, వ్యాపారులు
- స్వగ్రామాలకు తరలిన ఉద్యోగులు

రంగారెడ్డి, జనవరి 13 (నమస్తే తెలంగాణ) : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లాలోని శివారు ప్రాంతాలు ఖాళీ అయ్యాయి. అక్కడి నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులంతా ఆంధ్రా బాటపట్టగా, శివారులోని ఉద్యోగాలు, ఇతరత్రా వ్యాపార నిమిత్తం వచ్చిన వారు స్వగ్రామాలకెళ్తున్నారు. బాలాపూర్, బడంగ్‌పేట, మహేశ్వరం, రాజేంద్రనగర్, శంషాబాద్, అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, మంచాల, షాద్‌నగర్, కొత్తూరు వంటి ప్రాంతాలకు చెందిన వ్యాపారులు, రియల్‌ఎస్టేట్ నిర్వాహకులు గత రెండురోజులుగా ఆంధ్రాబాట పట్టారు. అనేకమంది ప్రముఖులు, సెలబ్రిటీలు ప్రతిఏటా సంక్రాంతికి ఏపీలోని పలు ప్రాంతాలకెళ్లి సరదాగా గడుపుతుంటారు. ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ బాటే పట్టారు. నగరం నుంచి స్వగ్రామాలకు వెళ్తున్న వారితో హైదరాబాద్–నాగార్జునసాగర్, హైదరాబాద్–విజయవాడ, హైదరాబాద్–బెంగళూరు రహదారులన్నీ జనంతో కిక్కిరిశాయి.

గ్రామాలకెళ్లే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- బీరువా తాళం చెవులను ఇంట్లో పెట్టరాదు.
- వాహనాలను ఇండ్ల ఎదుట నిలిపి తాళం చెవులను వెంట తీసుకెళ్లాలి.
- ఇంటి ఎదుట తలుపులకు సెంటర్‌లాక్ వేసి బయట గొళ్లెం పెట్టొద్దు.
- ఇండ్లకు నాసిరకం తాళాలు వాడొద్దు. తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలి.
- ఇంటి తలుపుల ముందు చెప్పులను ఉంచాలి
- బయటి గేటుకు లోపల తాళం వేయాలి
- పేపర్‌బాయ్, పాల వ్యాపారిని రావొద్దని చెప్పాలి.
- నమ్మకమైన వాచ్‌మెన్లను మాత్రమే నియమించుకోవాలి.
- ఊరికెళ్లేడప్పుడు నమ్మకమైన వారికి, అలాగే, స్థానిక ఠాణాలో సమాచారమివ్వాలి.
- మీరు బయటికి వెళ్లిన విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సోషల్ మీడియాలో పోస్టు చేయొద్దు

ఎవరిపైన అనుమానం వస్తే 100 టోల్‌ఫ్రీ నంబర్‌ను లేదా రాచకొండ పోలీసు కంట్రోల్‌రూం 8712662666 డయల్ చేయాలి

భూములిచ్చే వరకూ దీక్షలు ఆగవు

రిలే దీక్షలో కూర్చున్న గిరిజనులు

చేవెళ్ల రూరల్, జనవరి 13 : అక్రమంగా తమ నుంచి లాక్కున్న భూములను వెంటనే ఇప్పించాలని కొండకల్, వెలిమెల శివారులోని గిరిజన రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు చేపట్టిన రిలే దీక్షలు సోమవారానికి మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తమ నుంచి అక్రమంగా 80 ఎకరాల భూములను అపర్ణ, గ్రీన్‌మార్క్ రియల్ ఎస్టేట్ కంపెనీ వారు తీసుకున్నారని, వారికి ప్రభుత్వంలోని పెద్దలు సహకరిస్తున్నారని ఆరోపించారు. భూములు తమకు వచ్చే వరకూ నిరాహార దీక్షలు ఆగవని హెచ్చరించారు. దీక్షలో సీఐటీయూ డివిజ న్ కార్యదర్శి దేవేందర్, రాథోడ్, రెడ్డి రవి, చందర్, లక్ష్మణ్, గోపాల్, నిర్మల, వసుంధర, జంగయ్య, లక్ష్మణ్, టోప్యా, సేవ్యానాయక్, బంధం సురేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు మర్రివాగు రాజు, కైలాస్, అశోక్, దశరథ్, మల్లేశ్, నర్సింహులు, రాఘవేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దూప దీప నైవేద్య అర్చకులకు వేతనాలు చెల్లించాలి

కొడంగల్, జనవరి 13 : తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని డీడీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు లోకూర్తి జయతీర్థాచారి అన్నారు. దూప దీప నైవేద్య అర్చకులకు మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ప్రభు త్వం అర్చకుల మనోవేదనను గుర్తించి.. పెండింగ్ వేతనాలను చెల్లించాలన్నారు.

కమ్మేసిన పొగ మంచు..

ఉదయం తొమ్మిది గంటలైనా పొగమంచు తొలగలేదు. మంచు దుప్పటి సోమవారం చేవెళ్లను కమ్మేయడంతో వాహనదారులు, పాల విక్రేతలు, కూరగాయల వ్యాపారులు, పేపర్ బాయ్స్ తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వాహనదారులు హెడ్‌లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు.

–చేవెళ్లటౌన్, జనవరి 13

గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

కొత్తపల్లిలో క్రీడలను ప్రారంభిస్తున్న ఏసీపీ రాజు

యాచారం, జనవరి 13 : యువత గంజాయి, డ్రగ్స్ తదితర నిషేధిత వస్తువులకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంక్రాం తి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని.. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో యాచారం సీఐ నరసింహారావు, బీఆర్ఎస్ నాయకుడు లోహిత్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, బావోజీ, రాజేశ్, విప్లవ్‌కుమార్, యాదగిరి, పరమేశ్, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో మందా జగన్నాథం కృషి మరవలేనిది

తెలంగాణ రాష్ట్ర సాధనలో నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం చేసిన కృషి మరవలేనిదని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. సోమవారం ఉదయం ఆయన మందా జగన్నాథం భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి..కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ..మందా జగన్నాథం నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి చేసిన సేవలు మరవలేనివన్నారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపీ రాములు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, హరిచంద్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, సేవ్యానాయక్, మాజీ ఎంపీటీసీలు లచ్చి రాం నాయక్, గోపాల్, రమేశ్‌నాయక్, నాయకులు లాయక్‌అలీ, అశోక్, నర్సింహ, పాండూనాయక్, శ్రీనూనాయక్, సురేశ్ తదితరులు ఉన్నారు. **–కడ్తాల్, జనవరి 13**

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

కొండాపూర్, జనవరి 13 : మాదాపూర్‌లోని శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భోగిని పురస్కరించుకుని చిన్నారులకు బోగి పళ్ల ఉత్సవాన్ని నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం సంక్రాంతి పాటలతో అలరించగా, రేణుక ప్రభాకర్ బృందం గోదా కల్యాణం కూచిపూడి నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

సిటీబ్యూరో, జనవరి 13 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి పండుగకు ఊరెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల అయిన ఘటనలు గతేడాది చోటు చేసుకోవడంతో ఈ ఏడాది అలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది చోరీలు జరగకుండా ఉండాలంటే ఏమి చేయాలి, ఇన్సిడెంట్ ఫ్రీగా ఈ సంక్రాంతి పండుగ జరిగేందుకు క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉన్నతాధికారులు ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా శివారు ప్రాంతాలనే దొంగలు టార్గెట్ చేసే అవకాశాలుంటాయి. ఈ నేపథ్యంలోనే శివారు ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని ఆయా ఠాణాల ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశాలు అందాయి. బీఆర్ఎస్ హయాంలో ఇండ్లకు తాళం వేసి ఎలాంటి అపోహలు లేకుండా పండుగలకు నగరవాసులు ఉరెళ్లేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ఏడాది నేరాలు భారీగా పెరగడం, పెట్రోలింగ్ వ్యవస్థ అస్తవ్యస్తం కావడంతో టు పాత నేరస్థులు మళ్లీ దొంగతనాల

ముమ్మర పెట్రోలింగ్‌తో

నేరాలకు అడ్డుకట్ట

- సంక్రాంతికి ఊరెళ్లిన ప్రజలు..
- గతేడాది నేరాలు పెరగడంతో ఆందోళన
- మేమున్నామని ధైర్యం చెబుతున్న పోలీసులు

బాటపడుతుండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వాతావరణం తిరిగి వచ్చిందనే ఆందోళన నెలకొంది. దీంతో ఈ ఏడాది సంక్రాంతి పండుగకు ఉరెళ్లేవారు చాలామంది కుటుంబ సమేతకంగా కాకుండా, ఇంట్లో ఎవరో ఒకరు ఉండేలా చూసుకున్నారు.

జాగ్రత్తలు చెప్పినా...!

ఇప్పటికే ట్రై పోలీస్ కమిషనరేట్లలోని పోలీసులు పండుగకు ఊరెళ్ల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ధైర్యంగా ఉండాలంటూ పలు సూచనలు చేశారు. మేమున్నామనే భరోసాను కల్పించారు. అయితే గత ఏడాది క్రైమ్ రేట్ పెరగడంతో ప్రజలు భయం వీడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పోలీసులు జాగ్రత్తలు చెప్పినా, మన జాగ్రత్తలో మనం ఉండాలనే ఆలోచనలో కొందరు ఉండగా, పోలీసులు చూసుకుంటారనే ధోరణిలో మరికొందరు ఉన్నారు. పండుగలతో సంబంధం లేకుండా ట్రై పోలీస్ కమిషనరేట్లలో దొంగలు గత ఏడాది చెలరేగిపోయారు. ధార్ గ్యాంగ్, చడ్డీ, చుడీదార్ గ్యాంగ్‌లు హల్‌చల్ చేశాయి. దీంతో ఇంటికి తాళం వేసి వెళ్లేందుకు కొందరు భయపడుతూ ఇంట్లో మేముంటాం, మీ రు వెళ్లండంటూ చర్చించుకొని కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకుంటున్నారు.

విజిబుల్ పోలీసింగ్‌తోనే...

విజిబుల్ పోలీసింగ్‌తోనే నేరాలకు చెక్‌పెట్టవచ్చని ట్రై పోలీస్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలోని పోలీసులకు పెట్రోలింగ్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. పాత నేరస్థుల కదలికలను కనిపెడుతుండాలని, బాధితులు తమ స్వగ్రామాల నుంచి తిరిగి వచ్చిన తరువాతే ఎక్కడైనా దొంగతనాలు జరిగితే బయటకు వస్తాయి. అయితే గ్రామాలకు వెళ్లిన వారు ధైర్యంగా ఉంటూ సంతోషంగా పండుగలు చేసుకోవాలంటే పోలీసులు విస్తృతమైన ఏర్పాట్లు చేసుకొని విధు ల్లో పెట్రోలింగ్ నిర్వహించాల్సిన అవసరముంది. ఈ సంక్రాంతి పండుగకు ఒక్క దొంగతనం ఘటన కూడా జరగకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయి పోలీసులకు దిశా నిర్దేశం చేశారు.

ఏడాది గడిచినా.. మౌలిక వసతులేవీ?

సిటీబ్యూరో, జనవరి 13(నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. హైదరాబాద్ నగర రియాల్టీకి కీలకమైన శివారు ప్రాంతాల అభివృద్ధిని మరిచింది. ఏడాది కాలంలో ఏనాడూ నగరంతో పాటు, నగర శివారుల్లో ప్రజా అవసరాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు దృష్టి పెట్టలేదు. కనీసం ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులను కూడా పట్టాలెక్కించలేకపోయింది. బీఆర్ఎస్ హయాంలో నగరాభివృద్ధిని శివారు ప్రాంతాలకు విస్తరించేలా ప్రణాళికలను అమలు చేయగా, అందుకు భిన్నంగా ప్రస్తుత పాలన విధానాలున్నాయి.

కుంటుపడిన అభివృద్ధి

దాదాపు 2వేల చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన కోర్ హైదరాబాద్ నగరానికి మణిహారం లాంటి అవుటర్ రింగు రోడ్డు ఎంతో కీలకం. సుమారు 360 కిలోమీటర్లు మేర నగరం చుట్టూరా ఉన్న ఓఆర్ఆర్‌తో నగరం నలువైపులా అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేందుకు అవకాశం కల్పించింది. అయితే గడిచిన ఏడాది కాలంగా ఓఆర్ఆర్ వెంబడి అభివృద్ధి కుంటుపడింది. ప్రతిపాదనల్లో ఉన్న రేడియల్, లింకు, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను చేపట్టలేదు. ఇక శివారు ప్రాంతాలకు మెరుగైన రవాణా వసతులు కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను కూడా కార్యరూపంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురాలేదు. ఏడాది కిందట రెండు ఎలివేటెడ్ కారిడార్లకు శంకుస్థాపన చేసినా... ఇప్పటికీ ఆ ప్రాజెక్టు అవసరమైన భూముల సమీకరణ పూర్తి చేయలేదు. ఇక హెచ్ఎండీఏ పరిధిలో నిర్మించే లింకు రోడ్ల నిర్మాణ పనులన్నీ పెండింగ్‌లోనే పడగా... శివారు ప్రాంతాల్లో అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది.

ప్రతిపాదనలకే పరిమితం...

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలోనే హైదరాబాద్ నగరానికి గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులకు గతేడాది శంకుస్థాపన చేసింది. దీనికి అవసరమైన భూములను సేకరించేందుకు రక్షణ శాఖ అంగీకరించినా... ఇప్పటి వరకు ఆ భూములకు పరిహారం ఇచ్చేందుకు అనువైన భూములను సేకరించలేకపోయింది. దీంతో ఎలివేటెడ్ ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం ఇప్పుడు సందిగ్ధంలో పడిన నేపథ్యంలో... రక్షణ శాఖకు ఇవ్వాల్సిన దాదాపు 800 ఎకరాల పరిహారం ఇప్పుడు హెచ్ఎండీఏకు తలనొప్పిగా మారింది.

అదేవిధంగా అవుటర్ రింగు రోడ్డు లోపల ఉన్న ఎన్నో కాలనీలకు ఇప్పటికీ మెరుగైన రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభించిన ఎన్నో రోడ్లు నిర్మాణ దశలోనే ఉన్నాయి. ముఖ్యంగా బాచుపల్లి నుంచి మియాపూర్ వచ్చే మార్గంలో ఇంకా రోడ్డు నిర్మాణంలో ఉంది.